క్లుప్తంగా

'ఉగ్రం వీరం' ఆవిష్కరణ



రామాచారికి గ్రంథాన్ని అందజేస్తున్న ఈఓ

యాదగిరిగుట్ట: ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్ రచించిన ఉగ్రం వీరం గ్రంథాన్ని మంగళవారం యాదాద్రి దేవస్థానంలో ఈఓ భాస్కర్‌రావు ఆవిష్కరించారు. మొదటి గ్రంథాన్ని గాయకుడు, సంగీత దర్శకుడు, హైదరాబాద్‌కు చెందిన లిటిల్ మ్యూజిక్ అకాడమీ చైర్మన్ రామాచారికి ఈఓ అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని స్నిగ్ధ కాలనీలోని 11 కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సాయికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగన్నగూడెం, తుక్కాపురం రోడ్డు, టీచర్స్‌కాలనీలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సరఫరా ఉండదని తెలిపారు.

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం, లింగవారిగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. విద్యుత్ తీగల వద్ద చెట్టు కొమ్మలు తొలగించడానికి ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరాఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

రూ.లక్ష విరాళం అందజేత

బీబీనగర్: మండల కేంద్రంలో చేపడుతున్న వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆశ్రమ భవన నిర్మాణానికి స్థానిక ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి మంగళవారం రూ.లక్ష విరాళం సంఘ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కాసుల సత్యనారాయణ, మనోహర్, ఆగమయ్యగౌడ్, నరసింహారెడ్డి, లింగారెడ్డి, అశోక్, వీరేశం పాల్గొన్నారు.

డీసీఎం పట్టివేత

భువనగిరి క్రైం : పరిమితికి మించి ఆవులను తరలిస్తున్న డీసీఎంను పోలీసులు పట్టుకున్నారు. భువనగిరి నుంచి హైదరాబాద్‌కు డీసీఎంలో 13 ఆవులను తరలిస్తుండగా పోలీసులు హైదరాబాద్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలో గుర్తించి పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపారు.

మోటార్ సైకిల్ చోరీ

భువనగిరి క్రైం : పట్టణంలోని ఎస్‌బీఐ ఎదురుగా పార్క్ చేసిన బైక్‌ను మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ తన బైక్‌ను బ్యాంక్ ఎదురుగా పార్క్ చేసి బయటికి వెళ్లే సరికి గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. బాధితుడు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరస్వామి తెలిపారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

తుర్కపల్లి: ఆదర్శ పాఠశాలల్లో నిర్వహిస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని యాదాద్రిభువనగిరి జిల్లా సీఎంఓ పెసరు లింగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మీబాయి అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు, చైర్‌పర్సన్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. పాఠశాలలో జరుగుతున్న పనుల పురోగతిపైన చర్చించి, పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు పనులు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎంఈఓ కృష్ణ, మాలతి, శ్రీనివాస్, స్వరూపరాణి, బాలమణి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి నివాళి

రామన్నపేట : రామన్నపేట బాలుర ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం గణిత ఉపాధ్యాయుడిగా పనిచేసిన గార్లపాటి రవీందర్ సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లో మృతిచెందాడు. మంగళవారం పాఠశాల పూర్వ విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మశాంతించాలని మౌనం పాటించారు. కార్యక్రమంలో స్థానిక జూనియర్ కళాశాల లెక్చరర్ శివకోటి, ఎండీ జమీరొద్దీన్, అయ్యాడపు నర్సిరెడ్డి, కొత్తపల్లి అబ్రహం, సాల్వేరు లింగం, మహబూబ్ అలీ, మహేశ్వరం అశోక్, గురుకు శివ, బట్టె సంతోష్, మహ్మద్‌జానీ పాల్గొన్నారు.

బంగారు, వెండి ఆభరణాలు చోరీ

సంస్థాన్ నారాయణపురం: ఇంట్లో దాచిన బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఈ ఘటన సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన చిలువేరు వెంకులు, అంజమ్మ దంపతులు ఈ నెల 9వ తేదీన పెన్షన్ డబ్బులు రూ.2500, 5తులాల బంగారం, 55తులాల వెండి ఆభరణాలను ఒక కవరులో పెట్టి ఇంట్లోని ఓ గిన్నెలో దాచిపెట్టారు. డబ్బులు అవసరం ఉండడంతో మంగళవారం ఉదయం గిన్నెలో చూడగా.. బంగారు, వెండి ఆభరణాలు కనిపించలేదు. డబ్బులు మాత్రం ఉన్నాయి. దీంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జగన్ తెలిపారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

- కొన్ని చోట్ల బోర్డులకే పరిమితం
- పంపిణీ చేయకపోవడంతో మున్సిపల్ కార్యాలయంలోనే క్రీడా సామగ్రి
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



బగాయత్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన బోర్డు



మున్సిపల్ కార్యాలయంలోనే క్రీడా సామగ్రి

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని పలు పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. విద్యార్థులు, యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచి, క్రీడా సాధనకు ఉపయోగకరంగా ఉండేలా వీటిని నిర్మించారు. పట్టణ ప్రగతి నిధులు సుమారు రూ.16లక్షల వ్యయంతో పట్టణంలో ఎంపిక చేసిన అర్బన్‌కాలనీ, బీచ్ మహెల్లా, బొమ్మాయిపల్లి, ఇండోర్ స్టేడియం, రాయగిరి, హౌసింగ్ బోర్డు కాలనీ, బగాయత్ ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో క్రీడా ప్రాంగణాలను నిర్మించారు. వాలీబాల్, బ్యాడ్మింటన్, రింగ్‌బాల్ కోర్టులతో పాటు వ్యాయామం చేసుకునేందుకు వీలుగా ఏర్పాటు చేశారు.

గుంతలమయంగా..

పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్రీడా కోర్టులు కనుమరుగయ్యాయి. కోర్టులపై పరిచిన మట్టిని చదును చేయని కారణంగా వర్షాలకు కొట్టుకుపోయింది. దీంతో ప్రాంగణాలు గుంతల మయంగా మారాయి. లక్ష్యం నెరవేర కుండానే ప్రజాధనం దుర్వినియోగమైనట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

వసతులు కరువు

క్రీడా ప్రాంగణాల్లో కనీస వసతులు కూడా కల్పించలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని చోట్ల బోర్డులు మాత్రమే ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారనే వాదనలూ ఉన్నాయి. క్రీడా ప్రాంగణాల్లో అవసరమైన సామగ్రి, వసతులు కల్పించలేదని పులువురు క్రీడాకారులు పెదవి విరుస్తున్నారు. క్రీడా ప్రాంగణాల చుట్టూ వేప, గుల్మార్, కానుగ, చింతతో పాటు పలురకాల నీడనిచ్చే మొక్కలు నాటలేదు. కొన్ని చోట్ల నాటినా సంరక్షణ లేక ఎండిపోయాయి. కొన్నింటిని పశువులు మేయడంతో మైదానాలు కళ విహీనమయ్యాయి.

వినియోగంలోకి తేవాలి

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు వినియోగంలోకి తేవాలి. క్రీడా నైపుణ్యం పెంచేందుకు మైదానాలును ఏర్పాటు చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో క్రీడా సామగ్రి కూడా ఇవ్వని పరిస్థితి. వాటిని పంపిణీ చేసి ప్రాంగణాల్లో వసతులు కల్పించాలి.

– కొడారి వెంకటేశం, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకుడు

చనిపోతూ.. ఆరుగురికి ప్రాణదానం



సుజాత మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపాలిటీలోని 6వ వార్డుకు చెందిన మాజీ సర్పంచ్ జంపాల దశరథ భార్య సుజాత(40) ఇటీవల ఇంట్లో పనులు చేస్తూ కిందపడిపోయింది. గాయపడిన ఆమెను కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా మంగళవారం ఆమె బ్రెయిన్ డెడ్ అయినట్లుగా వైద్యులు ధ్రువీకరించారు. కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు ఆమె అవయవాలను ఆరుగురికి దానం చేశారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జెడ్పీచైర్మన్ సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, బూడిద భిక్షమయ్య గౌడ్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆమె మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, నాయకులు పుట్ట మల్లేషం, ఎజాజ్, శ్రీనివాస్, వట్టిపల్లి రాజు, సిద్దిమల్లయ్య, మాజీ సర్పంచ్‌లు ఎంపీటీసీలు తదితరులు కూడా సుజాతకు నివాళులర్పించారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

మోత్కూరు : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు మంగళవారం మోత్కూరులోని విద్యుత్, అగ్నిమాపక కార్యాలయాలు, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, కొణతం యాకూబ్‌రెడ్డి, కంచర్ల అశోక్‌రెడ్డి, కొండా సోంమల్లు, గజ్జి మల్లేష్, పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య నాయకులు చిప్పలపల్లి మహేంద్రానాథ్, పొన్నాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కళాత్మకంగా.. ఇక్కత్ వస్త్రాలు



ఇక్కత్ చీరలను పరిశీలిస్తున్న బొంతు శ్రీదేవి తదితరులు

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు ఎంతో కళాత్మకంగా ఉన్నాయని హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సతీమణి, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. మంగళవారం ఆమె పట్టణ కేంద్రంలోని చేనేత సహకార సంఘం, వస్త్రదుకాణాలు, చేనేత గృహాలను సందర్శించారు. అక్కడ మగ్గాలపై తయారవుతున్న ఇక్కత్‌వస్త్రాలను పరిశీలించారు. ఇక్కత్‌డిజైన్‌లను చూసి కార్మికుల కళానైపుణ్యాలను కొనియాడారు. ప్రతిఒక్కరూ విధిగా చేనేత వస్త్రాలను ధరించి చేనేతకళాకారులకు ఉపాధి కల్పించాలని కోరారు. అనంతరం చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈమె వెంట ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రష్మీ, ఝాన్సీ, మాజీ వార్డుసభ్యురాలు కొంక లావణ్య లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



స్నేహితుడి కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న మిత్ర బృందం

చౌటుప్పల్ : రోడ్డు ప్రమాదంలో చనిపోయిన మిత్రుడి కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు చేయూతనందించారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన ఎండి.చాంద్‌పాష గత నెల 27న రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అదే విధంగా ఆయన భార్య తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఈ పరిస్థితుల్లో ఆ కుటుంబం ఆర్థికంగా, మానసికంగా అవస్థలు పడుతోంది. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల 1992–93 బ్యాచ్ పదవ తరగతి స్నేహితులు ముందుకు వచ్చారు. పోగుచేసిన రూ.50వేల నగదును మంగళవారం చాంద్‌పాష ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్‌లోనూ తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ముత్యాల హన్మంతరెడ్డి, సుర్వి నర్సింహగౌడ్, గజం ఆనంద్, నర్రా రామలింగారెడ్డి, ఊడుగు వెంకటేశంగౌడ్, ఎండి.ఎజాస్‌పాష, సుర్కంటి భుజంగరెడ్డి, వీరమళ్ల ఓంనారాయణ, చెరుకు మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

వాస్కులర్ వ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్స



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రభాకర్

భువనగిరి : వాస్కులర్ వ్యాధికి యశోద ఆస్పత్రిలో మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు సికింద్రాబాద్ యశోద ఆస్పత్రి ఎండో వాస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్ తెలిపారు. మంగళవారం భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వాస్కులర్ వ్యాధి వచ్చిన వ్యక్తికి కాళ్లపై పుండ్లు ఏర్పడుతాయని ఆయన పేర్కొన్నారు. భూదాన్‌పోచంపల్లి మండలం జూలూరు గ్రామానికి చెందిన 76 సంవత్సరాల భిక్షపతికి షుగర్‌తో పాటు వాస్కులర్ వ్యాధి సోకిందని తెలిపారు. అతను ఎన్నో ఆస్పత్రులు తిరిగిన తర్వాత యశోదకు రాగా ఆధునిక ఎండో వాస్కులర్ ద్వారా చికిత్స చేసి, వ్యాధిని నయం చేసినట్లు వివరించారు. వాస్కులర్ వ్యాధి సోకిన వారు అధైర్యపడకుండా చికిత్స చేయించుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో డాక్టర్ భవిన్ ఎల్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

అనాజిపురంలో గిరి ప్రదక్షిణ



గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజిపురం గ్రామ ఓబులేశ్వరం శ్రీలక్ష్మీనర్సింహస్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా గిరి ప్రదక్షిణ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు భాస్కర్, పంతులు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి సిరికొండ అశోక్, పిట్టల శ్రీశైలం, ఏదునూరి నరేష్, గోద మల్లేయ్య, అందె సత్యనారాయణ, మిరియాల కష్టయ్య, రాచమల్ల విజయ్‌కుమార్, కష్ట తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం



మోత్కూరులో పట్టభద్రులను ఓటు అభ్యర్థిస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : బీజేపీతోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ పార్టీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి అన్నారు. నల్లగొండ–వరంగల్–ఖమ్మం శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టణ కేంద్రంలో మార్నింగ్ వాకర్స్ కోరారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల వెంకట్‌రెడ్డి, గోశిక నరహరి, శివ, కనకాచారి ఉన్నారు.

పట్టభద్రులు మద్దతు ఇవ్వాలి

భూదాన్‌పోచంపల్లి : వరంగల్, నల్లగొండ, వరంగల్ నియోజకవర్గ పట్టణభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం పట్టణ కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బస్వలింగం పాల్గొన్నారు.

మోత్కూరు : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మంగళవారం ఆ పార్టీ నాయకులు మోత్కూరులో ప్రచారం నిర్వహించారు. అదే విధంగా మండలంలోని పాలడుగు, దత్తప్పగూడెం గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు గుజ్జ సోమనర్సయ్య, పోచం సోమయ్య, గూడె మధుసూదన్, గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్‌రెడ్డి, చేకూరి మల్లేషం, జక్కా మోహన్‌రెడ్డి, సజ్జనం మనోహర్, యాదగిరి, ముత్తినేని తిరుమలేష్, రేగంటి శ్రీనివాస్, తీగల శ్రీధర్ గౌడ్, కొంపల్లి గణేష్, బరిగెల శేఖర్, పుల్లయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: నల్లగొండ–వరంగల్–ఖమ్మం పట్టుభద్రుల ఎమ్మెల్సీగా గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్, జక్కలి రాజు, భాస్కర్ నర్సింహ్మా, వంగరి రఘు, దాసోజు వెంకటాచారి, బూస శ్రీనివాస్, జగత్‌కుమార్, బండమీది కిరణ్‌కుమార్, ఉన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

మోటకొండూర్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ఇంచార్జ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, చిర్ర రవీందర్, గాజుల బాలరాజు, పీసరి తిరుమలరెడ్డి, భైరపాక స్వామి, అనంతుల పాండు రంగారెడ్డి, పాశం కృష్ణారెడ్డి, ఎల్లంల శ్రీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



చౌటుప్పల్‌లో పులిహోర పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



రామన్నపేట : నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్ : దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సేవలను కొనియాడారు. రాజీవ్‌యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని పండ్లు, పులిహోర పంపిణీ చేశారు. అదే విధంగా రాజీవ్ స్మారక భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్లాక్, మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహగౌడ్, నాయకులు తిరుపతి రవీందర్, ఉబ్బు వెంకటయ్య, పబ్బు రాజు, మొగుదాల రమేష్, ఎస్‌కె.జానిబాబు, చెరుకు లింగస్వామి, జీండ్రు అంజిరెడ్డి, ఎస్‌కె.జానిబాబు, ఆవుల ఏసుదాసు, వల్లం సత్యం పాల్గొన్నారు.

రామన్నపేటలో..

రామన్నపేట : దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం రామన్నపేట, సిరిపురం, వెల్లంకి గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్‌గాంధీ సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎండీ జమీరొద్దిన్, సిరిగిరెడ్డి నర్సింహారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, ఎండీ నాజర్, జెల్ల వెంకటేష్, సాల్వేరు లింగం, అక్రం, గంజి జగదీష్, పున్న వెంకటేష్, పగుడాల గణేష్, జెల్ల శ్రీనివాస్, గురుకు శివ, గౌలుసుల ప్రసాద్, రాపోలు రమేష్, బషీరుద్దౌలా, కొమ్ము శేఖర్, కె.అబ్రహంకుమార్, మహేశ్వర్ అశోక్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం)లో..

ఆత్మకూరు(ఎం): మాజీ ప్రధానమంత్రి దివంగత రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు యాస లక్ష్మారెడ్డి, జిల్లాల శేఖర్‌రెడ్డి, కందడి అనంతరెడ్డి, ముద్దసాని సిద్దులు, కట్టెకోల హన్మంతు గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, ఎద్దు వెంకటేశ్వర్లు, బత్తిని ఉప్పలయ్య, తవిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్ర పరిధిలోని సీతావానిగూడెం గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో సాంకేతిక విప్లవం తీసుకరావడంలో రాజీవ్‌గాంధీ చేసిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో గంగదేవి మహేశ్, సామల సుధాకర్‌రెడ్డి, సామల రాజిరెడ్డి, తంతరపల్లి భానుచందర్, మద్ది శివారెడ్డి, బుగ్గ రాజు, బుగ్గ ప్రవీణ్ పాల్గొన్నారు.

తుర్కపల్లిలో..

తుర్కపల్లి: దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రైవేట్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్‌నాయక్, చాడ భాస్కర్‌రెడ్డి, వనజహన్మంత్‌రెడ్డి, మోహన్‌బాబునాయక్, నర్సింహులు, రాజయ్య, వెంకటేష్‌గౌడ్, పవన్‌రాజు, రఘు, పట్టునాయక్, వెంకటేష్‌యాదవ్, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరులో..

మోత్కూరు : దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, కారుపోతుల వెంకట్, మందుల సురేష్, మెంట నగేష్, అవిశెట్టి కిరణ్, నిమ్మల శ్రీనివాస్, కోమటి మత్స్యగిరి, అన్నెపు పవన్, రవి, ఎస్.అనిల్, కె.నవీన్, ఎన్.రమేష్, రాహుల్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

ఆలేరులో..

ఆలేరురూరల్ : దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎజాజ్, వెంకటేశ్వరరాజు, సాగర్‌రెడ్డి, ఎగ్గిడి శ్రీశైలం, నీలం పద్మ, వెంకటస్వామి, తుంగ కుమార్, బీజాని భాస్కర్, ముదిగొండ శ్రీకాంత్, ఉప్పలయ్య, లోకేష్, అజయ్, జూకంటి సంపత్ పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం)లో..



భూదాన్‌పోచంపల్లిలో..



తుర్కపల్లిలో..

దొడ్డు రకం వరి ధాన్యానికీ బోనస్ ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మోత్కూరు : రైతులు పండించిన దొడ్డు, సన్న రకం వరి ధాన్యాలకు ప్రభుత్వం మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు ఒక మాట, తరువాత ఒక మాట అన్నట్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని రైతులందరికీ బోనస్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో నాయకులు కొండా సోంమల్లు, విష్ణు, జి.మల్లేషం తదితరులు ఉన్నారు.

స్కాలర్‌షిప్‌కు ఎంపిక

మోత్కూరు : మోత్కూరు జెడ్పీహెచ్ఎస్‌లో 8వ తరగతి అభ్యసిస్తున్న కొక్కుల ఉషశ్రీ, ఎం.డి.ఫర్హాన్ గత ఏడాది డిసెంబర్‌లో నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షల్లో ప్రతిభ చూపారని ఆ పాఠశాల హెచ్ఎం తీపిరెడ్డి గోపాల్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఇద్దరు విద్యార్థులకు ప్రభుత్వం నుంచి ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు ప్రతి సంవత్సరం రూ.6 వేల చొప్పున స్కాలర్‌షిప్ అందుతుందని చెప్పారు. విద్యార్థులను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లా కేంద్ర ఆస్పత్రిలో అరకొర వైద్యం

- సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్



రోగులతో మాట్లాడుతున్న జహంగీర్

భువనగిరి : జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు అరకొర వైద్యం అందుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర ఆస్పత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో వైద్యుల కొరత ఉందని, వెంటనే ఖాళీగా ఉన్న వైద్యులు, ఇతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలన్నారు.ఆయన వెంట నాయకులు బట్టుపల్లి అనురాధ, దాసరి పాండు, మాయ కృష్ణ, దయ్యాల నర్సింహ, గద్దం వెంకటేష్, నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, చింతల శివ, అంజయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన గంగదారి వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె కుటుంబానికి అదే గ్రామానికి చెందిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి మంగళవారం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తేనే యువతకు మేలు



మోత్కూరులో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

మోత్కూరు : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిస్తేనే నిరుద్యోగ యువతకు మేలు కలుగుతుందని ఆ పార్టీ నాయకురాలు బద్దుల సునిత, చందు అన్నారు. మంగళవారం మోత్కూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ అధ్యక్షతన జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు కారుపోతుల వెంకట్ గౌడ్, మందుల సురేష్, నాయకులు పురుగుల నరసింహ, నాయకులు గద్దం నరసింహ పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలో ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు గద్దం నరసింహ, అవిశెట్టి అవిలుమల్లు, బయ్యని రాజు, కోమటి మత్స్యగిరి, అనిల్, రాజు, మత్స్యగిరి పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

ఆత్మకూరు(ఎం): నల్లగొండ–వరంగల్–ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, సునిత మంజుల, అనంతరెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లి: కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లన్నను గెలింపించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శంకర్‌నాయక్, చాడ భాస్కర్‌రెడ్డి, మోహన్‌బాబునాయక్ పాల్గొన్నారు.

పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయండి

వలిగొండ : ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లన్నను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో ప్రైవేట్ లెక్చరర్లు, పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న గౌడ్, మహ్మద్ అతహర్, నవాజ్ పాషా పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లన్నను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు మంగళవారం సర్వేల్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు వెనుముల శంకర్‌రెడ్డి, షేక్ షబ్బీర్, చిలకరాజు రాజు, సుక్క స్వామి, చెరుకు నరేష్, గుండె రాజేష్ యాదవ్, సాయి, శ్రీశైలం తదితరులు ఉన్నారు.